www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
21 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## నేడే రెండో విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశం
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి హరీష్ రావు

3

## ఈ 'బలగం' మనందరిదీ

- రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సినీ హీరో మంచు మనోజ్, గబ్బర్‌సింగ్ గ్యాంగ్
- నేరేడ్‌మెట్ క్రాస్‌రోడ్స్‌లో సరికొత్త ఫ్యామిలీ రెస్టారెంట్

విశాల భారతి, హైదరాబాద్: బలగం సినిమాతో మనందరం కుటుంబ విలువల గురించి తెలుసుకున్నామని, అలాగే ఈ రెస్టారెంటుకు సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి అన్నిరకాల రుచులనూ ఆస్వాదించవచ్చని

4





## ఓనం వేడుకల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

ఇద్దరు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం తన వంతు ఆర్థిక చేయూతను అందించడం గొప్ప విషయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.

2



# పారదర్శకతతో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు..
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపు

**పటాన్ చెరు-విశాలభారతి :** దేశంలోనే మొట్టమొదటిసారిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, మైనార్టీ బంధు, బి సి బందు, గృహలక్ష్మి పథకాల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఇందులో ఎలాంటి సిఫార్సులకు తావులేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందించాలని, ప్రతి అంశాన్ని రాజకీయం

..మిగతా 2 లో

ప్రభుత్వ పథకాలు కావాలా

## బిఆర్ఎస్ పార్టీలో చేరండి

- బిఆర్ఎస్ పార్టీ వారికే ప్రభుత్వ పథకాలు
- వలస వచ్చిన బిహారీలకు పథకాలు
- ఇతర పార్టీలకు వారికి పథకాలు వర్తించవు.?
- పథకం కావాలంటే బిఆర్ఎస్ పార్టీలో చేరాల్సిందే

6



13వ రోజు సందయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో

## ఉచిత కంటి పరీక్షలు

- ప్రతి మనిషిలో సేవ చెయ్యాలనే సంకల్పం ఉండాలి
- ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్
- రాబోయే రోజుల్లో ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం

4



2

## మెగా డీఎస్సీ నిర్వహించాలి

- ఓయూ లో విద్యార్థుల నిరసన
- సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నిలపెట్టుకోవాలి



2

## అక్టోబర్ లో విద్యార్థి నిరుద్యోగ ప్రజాకోర్టు



# మెగా డీఎస్సీ నిర్వహించాలి

- ఓయూ లో విద్యార్థుల నిరసన
- సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నిలపెట్టుకోవాలి

**ఓయూ,విశాలభారతి:** సీఎం కేసీఆర్ అసెంబ్లీ లో చెప్పినట్లు గా 13000 అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని ఓయూ విద్యార్థులు కోరారు. బుధవారం ఓయూలో మినీ డిఎస్సి కాదు మేఘ డీఎస్సి ఇవ్వాలని కోరారు. ఓయూ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్ట్స్ కళాశాల వద్ద మోకాళ్లపై కూర్చుని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.13 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం తప్పదని హెచ్చరించారు.మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ ముద్దు అని నినాదాలు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీఎం కేసీఆర్ స్పందించి వెంటనే మేఘ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, నిరుద్యోగులు ఎ ఐ ఎస్ ఎఫ్ నేత ఉప్పల ఉదయ్ కుమార్, విద్యార్థులు మహిపాల్, గణేశ్, సురేశ్, రాజు, కేశవ్,ఉమేష్, పాల్గొన్నారు.





# పారదర్శకతతో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు..
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు, నిధుల కేటాయింపు

**పటాన్ చెరువిశాలభారతి :** దేశంలోనే మొట్టమొదటిసారిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, మైనార్టీ బంధు, బి సి బంధు, గృహలక్ష్మి పథకాల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఇందులో ఎలాంటి సిఫార్సులకు తావులేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందించాలని, ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ మొట్టమొదటిసారిగా దళిత బంధు గృహలక్ష్మి మైనార్టీ బందు బీసీ బందు లాంటి విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఇంటింటి విచారణ తర్వాతే లబ్ధిదారుల ఎంపిక చేయడం జరిగిందని గుర్తు చేశారు. పనిచేస్తేనే ప్రజలు ఆదరిస్తారని తిరిగి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడతారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో పదవులు శాశ్వతం కాదని.. చేసిన అభివృద్ధి పనులే శాశ్వతంగా మిగులుతాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయని, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. అంగన్వాడి ల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ వేతనాలు పెంచుతూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారని తెలిపారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు వెంటనే విరమించి విధుల్లోకి చేరాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి పాఠశాలలకు తాళాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం రోజురోజుకు పెరుగుతోందని, సంబంధిత ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పటాన్చెరు జాతీయ రహదారి నుండి పెద్దకంచెర్ల మీదుగా దౌల్తాబాద్ బ్రిడ్జి వరకు 18 కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన స్పోర్ట్స్ కిట్లను అతి త్వరలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీడీవో బన్సీలాల్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అక్టోబర్ లో విద్యార్థి నిరుద్యోగ ప్రజాకోర్టు


**ఓయూ,విశాలభారతి:** అక్టోబర్ మెదటి వారం లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి ,నిరుద్యోగ ప్రజాకోర్టును నిర్వహించనున్నట్లు ఓయూ విద్యార్థులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సమావేశం ఏర్పాటు చేసిన వారు వివిధ అంశాలపై లోతుగా చర్చించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వన్ని గద్దె దింపడడం ప్రధాన లక్ష్యం అన్నారు.సీఎం కేసీఆర్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా, విద్యార్థి, నిరుఉద్యోగుల వ్యతిరేక విధానాలను అవలంభిస్తు ఉన్నత విద్యా ఉద్యోగ ఉపాధి కల్పన లో వైఫల్యం చెందినట్లు వారు ఆరోపించారు. యూనివర్సిటీ ల్లో కనీసం నియామకాలు,మౌలిక వసతులు కల్పించలేదని,ప్రభుత్వ భూములు అప్పనంగా తమ వర్గాల వారికి అప్పనంగా అమ్ముకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థులు, నిరు ఉద్యోగ,నిరుపేద ప్రజలకు మ్యానిపిస్టో పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి నిరు ఉద్యోగ ప్రజా కోర్టులో బీజేపీ,బీఆర్ఎస్ వ్యతిరేక శక్తులను ఏకం చేసి ప్రజా కోర్టులో నిలదీసి ఓడిస్తాం అంటూ హెచ్చరించారు. ఓయు విద్యార్థి నిరుద్యోగ నెత.చనగాని దయాకర్,లోకేష్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, బాల లక్ష్మి, TPCC అదికార ప్రతినిధి రియాజ్, భిక్షపతి నాయిక్, డా.వెంకన్న బాబు,కోట శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, వెంకట్ నాయక్,సత్య, రమేష్ రాథోడ్, శేషు ,నిరంజన్, హరీష్, విద్యార్థులు నిరు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వినాయకుడి సేవలో బిఆర్ఎస్ బండి రమేష్

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ,వివేకానంద నగర్ డివిజన్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజ కార్యక్రమలలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోనీ ఆల్విన్ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్ లోని పలు కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిమజ్జనం వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ మనీష్,



శివ,సాయి,అనిల్, అఖిల్, శ్రీకాంత్,శంకర్,నీకేల్, భరత్,ఈస్ట్ సాయి కాలనీ ప్రెసిడెంట్ కె ప్రకేష్, శోధ్య వర్ధన్,సతీష్,రమేష్,అఖిల్, ఎలాష్,దినేష్ బాబు,సాయి, లక్ష్మి,ప్రసాద్,శరత్,విగేష్, వాసు, శ్రీను,నందన్,మహేష్, ప్రదీప్,చిన్న,దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

- సత్యనారాయణ సేవలు భేష్
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఇద్దరు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం తన వంతు ఆర్థిక చేయూతను అందించడం గొప్ప విషయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధి లోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ కు చెందిన విద్యార్థి సుమంత్,మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఎ నగర్ కి చెందిన గంగభావని అనే పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం చెరో రూ.25 వేల చొప్పున రూ. 50,వేల ఆర్థిక సహాయాన్ని శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్ అధినేత సత్యనారాయణ మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా బుధవారం అందజేశారు .ఈ సందర్భంగాఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్ అధినేత సత్య నారాయణ గొప్ప మనసున్న వ్యక్తి,మానవతా దృక్పథంతో పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు సహాయంగా ముందుకు రావడం చాలా అభినందనీయమన్నారు. ఇతరులకు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు.ఆర్థిక పరిస్థితులు విద్యకు ఆటంకం కలకూడదని ఉద్దేశంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇద్దరి భవిష్యత్తు ,ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షించి చూపిన చొరవ ఇతరులకు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో రమణ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# నేడే రెండో విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశం
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి హరీష్ రావు

**పటాన్ చెరువిశాలభారతి:** నిరుపేద ప్రజలకు అత్యంత ఖరీదైన ప్రాంతంలో 50 లక్షల రూపాయల విలువ చేసే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించి అందజేస్తున్న మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని భారతి నగర్, రామచంద్రపురం, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో రెండో విడతలో ఎంపికైన 500 మంది లబ్ధిదారులతో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా రాజకీయాలకు అతీతంగా పూర్తి పారదర్శకతతో అత్యంత ఆధునిక సాఫ్ట్వేర్ సహాయంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రెండో విడతలో ఎంపికైన 500 మంది లబ్ధిదారులకు కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గురువారం లాటరీ పద్ధతిన బ్లాక్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇళ్ల పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కాబోతున్నట్లు పేర్కొన్నారు. పటాన్ చెరుకు సంబంధించిన లబ్ధిదారులందరిని క్యాంపు కార్యాలయం నుండి బస్సులు ఏర్పాటు చేసి కొల్లూరుకి తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానికులకే కేటాయించాలి

- జీవో 58&59, రెవిన్యూ అధికారుల ఆగడాలు అరికట్టాలి.
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు మేడిపల్లి మండల ఏఐటీయూసీ కార్యదర్శి దండు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్. , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల జరుగుతున్న అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ధర్నా కార్యక్రమం నిర్వహించి మేడిపల్లి మండల తాసిల్దార్ హసీనా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మరియు పుట్ట. లక్ష్మణ్, ఇరువురు మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి అని, ప్రభుత్వ భూములను పరిరక్షించి, భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ పీర్జాదిగూడ జంట కార్పొరేషన్లలో నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ ఎన్నో సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. వారు ప్రభుత్వం అందించే డబల్ బెడ్రూంలో కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. కానీ అర్హులైన వారికి ఇవ్వకుండా హైదరాబాద్ పట్టణంలో నివసిస్తున్న వారికి కేటాయించారు. దీంతో స్థానికులకు అన్యాయం జరిగింది. కావున వెంటనే అర్హులైన వారికి స్థానికులకు కేటాయించాలి. ప్రభుత్వం ప్రకటించిన 58& 59 జీ.వో.,లలో దరఖాస్తు చేసుకొని అధికంగా వేసిన డబ్బులు కట్టకపోవడంతో రెవెన్యూ అధికారులు కూల్చివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వెంటనే వాటిని ఆపివేయాలని కోరుతున్నాం. జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని స్థలాలను పరిరక్షించాలని సిపిఐ పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి.బి బాలరాజ్, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు అధ్యక్షులు భూతం ఐలయ్య, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, జి నాగరాజు, మాచర్ల కనకయ్య, బొందయ్య, మేకల లక్ష్మి, లక్ష్మమ్మ, నర్సమ్మ, సత్తమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

**బీజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్**

**పటాన్ చెరువిశాలభారతి :** చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకమని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. లోక్ సభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇస్నాపూర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడారు. దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా డిమాండ్ లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఈ బిల్లుకు ఆమోదం తెలిపడం హర్షణీయమన్నారు. మహిళలకు ట్రిపుల్ తలాక్, చట్ట సభల్లో "నారీ శక్తి వందన్ అభియాన్" పేరుతో రిజర్వేషన్స్ లాంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పటాన్ చేరు నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూన్నామని గడిల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.



# లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- రఘునాథ్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** లంబోదరుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజానీకం పై ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనేత మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండప నిర్వహకుల ఆహ్వానం హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు గౌడ్,గోపాల్ యాదవ్,వంశీ వర్ధన్, వెంకటేశ్వర రెడ్డి,బాలింగ్ సురేష్ గౌడ్,విజేందర్ సింగ్, బండి భాస్కర్,చరణ్ రెడ్డి, భరత్ యాదవ్,రాజేష్ యాదవ్,కుమార్ సాగర్, కిరణ్ రెడ్డి,పవన్,జావేద్,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# గణనాధుని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డ్ వాణి నగర్, వేదిరి టౌన్షిప్, మున్సిపల్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో భక్తులు గణనాధుని ఆరాధించుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం వాణి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రావిటీ ఫిట్నెస్ వ్యాయామశాలని మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.



# వినాయక ఉత్సవాల్లో మొవ్వ సత్యనారాయణ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హఫీజ్ పేట్ డివిజన్ లో పాత హఫీజ్ పెట్ టీం త్రిశూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మొవ్వా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరదాల నరేష్, జితేందర్,సంగారెడ్డి ,కృష్ణ, సందీప్ రెడ్డి,సునిల్ రెడ్డి,అక్షియ్ గౌడ్,విజయ్ కుమార్,అవినాష్ గౌడ్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.





# ఈ 'బలగం' మనందరిదీ

- రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సినీ హీరో మంచు మనోజ్, గబ్బర్‌సింగ్ గ్యాంగ్
- నేరేడ్‌మెట్ క్రాస్‌రోడ్స్‌లో సరికొత్త ఫ్యామిలీ రెస్టారెంట్

**విశాల భారతి, హైదరాబాద్:** బలగం సినిమాతో మనందరం కుటుంబ విలువల గురించి తెలుసుకున్నామని, అలాగే ఈ రెస్టారెంటుకు సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి అన్ని రకాల రుచులనూ ఆస్వాదించవచ్చని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నేరేడ్‌మెట్ క్రాస్‌రోడ్స్‌లో కొత్తగా ఏర్పాటుచేసిన బలగం ఫ్యామిలీ రెస్టారెంటును ఆయన బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఒకేసారి 64 మంది కూర్చుని తినగల ఈ రెస్టారెంటులో అన్నిరకాల బిర్యానీలు, సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్, చైనీస్, బ్రెడ్స్, గ్రిల్స్, తందూరీ.. ఇలా అన్ని రకాల ఆహార పదార్థాలు ఉంటాయి. నేరేడ్‌మెట్ వాసులు ఇంతకుముందు ఫైన్ డైన్ రెస్టారెంటుకు కుటుంబంతో వెళ్లాలంటే కనీసం రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చేదని, ఆ లోటును తీరుస్తూ అందరికీ అందుబాటులో ఇంత మంచి రెస్టారెంటును ప్రారంభిస్తున్నందుకు దీని యజమానులను అభినందిస్తున్నానని ప్రముఖ టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ అన్నారు. కుటుంబం మొత్తం వచ్చి కూర్చుని తినేందుకు అనువుగా ఉండే మంచి యాంబియెన్స్ ఇక్కడ ఉందని ఆయన ప్రశంసించారు. రెస్టారెంటు ప్రారంభోత్సవంలో గబ్బర్‌సింగ్ గ్యాంగ్ సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సందడి చేశారు.

ఈ సందర్భంగా రెస్టారెంటు యజమాని బొల్లా హరిత మాట్లాడుతూ, నేరేడ్‌మెట్ ప్రాంత వాసులు మంచి ఫ్యామిలీ ఫైన్ డైన్ రెస్టారెంటు కావాలంటే ఇటు సైనిక్‌పురి లేదా ఏఎస్ రావు నగర్ వరకు వెళ్లాలని, లేదా నాలుగు కిలోమీటర్లు వెళ్తే తిరుమలగిరి వరకు వెళ్లాల్సి వస్తుందని, అందువల్ల ఈ ప్రాంతవాసుల అవసరాలను తీర్చాలన్న ఉద్దేశంతో, వారికి మంచి ఆహారం అందిచాలన్న లక్ష్యంతో ఈ రెస్టారెంటు ప్రారంభించామన్నారు.



# 13వ రోజు సందయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

- ప్రతి మనిషిలో సేవ చెయ్యాలనే సంకల్పం ఉండాలి
- ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్
- రాబోయే రోజుల్లో ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం
- ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రతి మనిషి లాభం ఆశించకుండా సామాజిక సేవ చేస్తే ఆ వ్యక్తికి పేరు,ప్రతిష్టలు, గౌరవం తాను చేసిన సేవలే సంఘములో మంచి గుర్తింపు తీసుకొస్తాయని ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ తెలిపారు.బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్, షంషీగూడ,ఇంద్ర హిల్స్,ఆశా నగర్,చత్రపతి మహంకాళి నగర్ కాలనీ వాసుల కోసం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు.దాదాపు 500 మందికి కంటి పరీక్షలు చేసి 400 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రెటరీ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ట్రస్ట్ సేవలు మరింత విస్తృత పరిచి పేద ప్రజలకు లబ్ధి చేకూరాలని కృషి చేస్తామన్నారు.ప్రజలు ఆశీర్వదిస్తే రాజకీయంగా ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ్ రావు యాదవ్,నరసింహచారి, ఆంజనేయులు,కృష్ణ గౌడ్, సందీప్ గౌడ్,షేక్ చాంద్, సుధాకర్,సురేష్,శ్రీనివాసులు, విమల,పద్మ ,సైదమ్మ,అనూశ, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోనీ శిల్పారామం లో బీహార్ కనెక్ట్ చేనేత హస్త కళ మేళ సందర్భంగా అనూష, శ్రీనివాస్, ఒగ్గు ప్రవీణ్, శిష్య బృందం చే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించింది.గజవదన, కులుకగా నడవరో, రారవేణు, తక్కువవేమి మనకు,హిందోళం తిల్లానా,బ్రహ్మాంజలి,జతిస్వరం,వినాయక కౌత్వం, మండూక శబ్దం, కొలువైతివా తదితర అంశాలను ప్రదర్శించారు. మాధవి, భావన, సంజిత, లోచన, మానస, ఆశ్రిత, అనుష్క,సాత్విక, హర్షిని, పూర్వి, లు ప్రదర్శించిన కళారూపాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# టీఎన్జీవో నాయకుడు కృష్ణయాదవ్ మృతి

**నివాళి అర్పించిన ముజీబ్ హుసేనీ**

**విశాల భారతి, హైదరాబాద్:** టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా.. సిటీ కాలేజ్ యూనిట్ ప్రెసిడెంట్ కృష్ణ యాదవ్ బుధవారం మృతి చెందారు. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. ముజీబ్‌హుసేనీ ఆధ్వర్యంలో టీఎన్జీవో సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, బొల్లిగిద్ద శంకర్ వైదిక్ శస్త్ర కృష్ణ యాదవ్ పార్థీ దేహానికి ఘన నివాళులు అర్పించారు. కృష్ణ యాదవ్ స్నేహశీలి అని, తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత నాలుగు సార్లు సిటీ కాలేజ్ అధ్యక్షుడిగా తన సేవలు అందించినట్లు ముజీబ్‌తెలిపారు. ఆయన సేవ ఎప్పటికీ హైదరాబాద్ జిల్లా మర్చిపోలేదని, హైదరాబాద్ జిల్లా గొప్ప నాయకుడిని కోల్పోయిందని ముజీబ్‌ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులకు రూ.25 వేల నగదు ఆర్థిక సాయం చేశారు.

# మహిళలకు నేడు నిజమైన స్వతంత్రం

- మహిళా మోర్చా అధ్యక్షురాలు బచ్చు కృష్ణప్రియ
- ప్రధాని నరేంద్ర మోడీకి మహిళల తరపున ప్రత్యేక ధన్యవాదాలు



**మేడ్చల్ ,విశాలభారతి:** నరేంద్ర మోడీ మరియు కేంద్ర మంత్రి వర్గానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మేడ్చల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో చారిత్మాత్మకమైన నిర్ణయం భారతీయ జనతా పార్టీ తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం మహిళలందరూ ఆనందించదగిన విషయమని పేర్కొన్నారు. సంపూర్ణ మహిళ సాధికారత సాధించే దిశగా చట్టసభలలో ఈ 33 శాతం మహిళా బిల్లును క్యాబినెట్ ఆమోదించి చారిత్మాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

**సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.వర్షపు నీరు, మురుగు నీరు,ఎక్కడ కూడా నిలవకుండా చూస్తామని అన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్ సీనియర్ నాయకులు గిరి,చందు,కాలనీ వాసులు, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





## బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం

**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రథం శాల వద్ద గల అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాల్లో భాగంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళ సాధికారతక బృందం మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ బాలికలను చదివిస్తే మహిళా సాధికారితక సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, హింస చట్టం, ఫోక్స్ యాక్ట్ చట్టం, చైల్డ్ లైన్, సఖి సెంటర్, భరోసా సెంటర్, అలాగే హెల్ప్ లైన్ నెంబర్ 181,100, 1098 నంబర్ల పైన చట్టాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉదయశ్రీ, వైస్ చైర్మన్ చిర్ల రమేష్, వార్డ్ కౌన్సిలర్ మహేష్, సాయికుమార్, మల్లేష్, జెడ్పిటిసి శైలజ, మరియు మహిళా సాధికారత బృందం సభ్యులు ప్రియాంక, వాసవి, నవిత, తదితరులు పాల్గొన్నారు.



## కొమ్ము భాగ్యమ్మ మృతి పార్టీకి తీవ్రలోటు

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండల్ లింగాపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కొమ్ము భాగ్యమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సంజీవ రావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అలాగే ఆర్థిక సాయంతో పాటు అన్ని విధాల వారి కుటుంబాని ఆదుకుంటామని అన్నారు. వారితోపాటు మాజీ కోఆప్షన్ సభ్యులు అక్రమ్, కాంగ్రెస్ పార్టీ లింగాపూర్ గ్రామ అధ్యక్షులు దాగిల్ల శంకర్, యూత్ ప్రెసిడెంట్ పల్లి దాస్, వార్డు మెంబర్ సంజీవ, గోపాల్, నాగులూరి రాములు, ప్రవీణ్, విజయ్, వినోద్, బీసీ సెల్ అధ్యక్షుడు బాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు బైండ్ల మురళి, రమేష్, సుధాకర్, ఆకుల నరసింహ, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## 'పంచాయతీ భవనాల పనులు వేగవంతం'

**రంగారెడ్డి, విశాలభారతి:** గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని డీపీవోలకు, సంబంధిత తహసీల్దార్లకు కలెక్టర్ హరీష్ సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జీవో 59లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్లందరూ తమతమ మండలాల్లో ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. ప్రజావాణిలో భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులు, ధరణి దరఖాస్తులతో పాటు ఇతర సమస్యలపై వచ్చే ఏ దరఖాస్తులైన పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏవో ప్రమీల రాణి, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## స్వేచ్ఛగా బతుకనిస్తలేరు స్వతంత్రంగా తిరుగనిస్తలేరు

- **భూదందాలు తప్పిస్తే ప్రజాసమస్యలు పట్టించుకోని పాలకులు.**
- **తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయి.**
- **రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుంది.**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గద్దెనెక్కిన పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇతర పార్టీల వారిని స్వేచ్ఛగా బతుకనిస్తలేరు, స్వతంత్రంగా తిరుగనిస్తలేరని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. బుధవారం మండలపరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల, విద్యార్థుల బలిదానాలను చూసి చలించిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్నిస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాస్త తాగుబోతు, దుర్మార్గుల చేతిలో అల్లాడుతుందని ఆయన ధ్వజమెత్తారు. అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఈనెల 17వ తేదీన కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభలో సోనియా గాంధీ 6 గ్యారంటీ పథకాలను నిరుపేద ప్రజల సంక్షేమం కోసం ప్రకటించడం జరిగిందన్నారు.
మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్ సిలిండర్ , నిరుపేదలకు 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్ , కౌలు రైతుకు పదిహేను వేల రూపాయల సాయం , పదిలక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా లాంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని సోనియమ్మ భరోసా కల్పించడం జరిగిందన్నారు. 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిప్పళ్ళ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ , నాయకులు ఎల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనాథ్, రమేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మానవసేవే మాధవసేవ

- **పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్ లు పంపిణీ**
- **యూత్ కెన్ లీడ్ ఫౌండేషన్, రఘునాథ్ ట్రస్ట్ ద్వారా చేయూత**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మానవసేవే మాధవసేవని, సామాజిక సేవల్లో,ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని యూత్ కెన్ లీడ్,రఘునాథ్ ఫౌండేషన్ చైర్మన్ సాయిరాం యాదవ్ అన్నారు. బుధవారం ఖానమెట్ లోని ఇజ్జత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను ట్రస్టు ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాయిరాం యాదవ్ మాట్లాడుతూ బడుగు,బలహీన,పేద వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు మా ట్రస్ట్ ఆదుకునేందుకు ముందుంటుందని తెలిపారు. అందులో భాగంగా ఎందరో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు,చిరు వ్యాపారులకు గొడుగులు,ఆటో డ్రైవర్లకు ఉచితంగా హెల్త్ కార్డులను అందించామన్నారు.ఎంత సంపాదించిన అందులో కొంత పేదవారికి సహాయం చేస్తే వచ్చే ఆ సంతృప్తి మాటల్లో చెప్పలేనిదన్నారు.ట్రస్టు ద్వారా నిత్యం ఎందరో అభాగ్యులకు సేవలు అందిస్తున్న వారి ట్రస్ట్ సభ్యులకు ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో భరత్,రాజేష్, గంగాల పవన్, కుమార్,అఖిల్, కొండ గౌడ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## గణనాధుని సేవలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**ముఖ్య అతిథులుగా పాల్గొన్నా ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ లోని గాంధీ ఎస్టేట్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ గౌడ్,మల్లేష్, అపార్ట్మెంట్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## కవితకు శుభాకాంక్షలు

**ఓయూ,విశాలభారతి:** బి ఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్ బుధవారం ఎం ఎల్ సి కవిత ని ఆమె నివాసంలో కలుసుకుని పార్లమెంట్‌లో నారీ శక్తి వందన్ అధినియం (మహిళా రిజర్వేషన్ బిల్లు)ను ఆమోదించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సాంస్కృతిక సంప్రదాయలను జాతీయ స్థాయిలో తీసుకు వెళ్లిన ఘనత కవిత కె దక్కిందన్నారు.

# ప్రభుత్వ పథకాలు కావాలా బిఆర్ఎస్ పార్టీలో చేరండి

- బిఆర్ఎస్ పార్టీ వారికే ప్రభుత్వ పథకాలు
- వలస వచ్చిన బిహారీలకు పథకాలు
- ఇతర పార్టీలకు వారికి పథకాలు వర్తించవు.?
- పథకం కావాలంటే బిఆర్ఎస్ పార్టీలో చేరాల్సిందే



**మేడ్చల్,విశాలభారతి:** గృహ లక్ష్మీ పథకం కేవలం పైరవీ కారులకు మాత్రమే వరించింది. కేశవరం గృహ లక్ష్మి లబ్ధి దారుల లిస్ట్ ని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. కేవలం పేదలకు నిజమైన లబ్ధి దారులకు మాత్రమే వచ్చింది అని ఎవరైనా తమ గుండెలమీద చెయ్యి వేసుకుని చెప్పగలరా? అంటూ మేడోజు లక్ష్మి, ఆవేదన వ్యక్తంచేశారు. తను కూడా దరఖాస్తు చేసుకున్న నాకు చిన్న రేకుల ఇల్లు ఉంది. అయినా నాకు రాలేదు, పెద్ద పెద్ద మేడలు ఉన్న వారికి వచ్చింది. మరి కేశవరం లో నాకు ఎందుకు రాలేదు ఎవరైనా సమాధానం చెప్పగలరా?

కేశవరం లో ఒక ప్రజా ప్రతినిధి ఫ్యాక్టరీలో పని చేసే ఒక బిహార్ వ్యక్తికి రావడం ఎంతవరకు సబబో చెప్పగలరా? అని ప్రశ్నించారు. మరి నేను చేసిన పాపం ఏమిటి? గ్రామస్తురాలు మనోవేదన కు గురై అడుగుతున్న ప్రశ్న మనసున్న అధికారి కానీ నాయకులు కానీ నా ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇలాంటి సంఘటనలు, కేవలం గృహలక్ష్మి, కాదు దళిత బంధు ,అయినా బీసీ బంధు, అయినా ఏ బంధు అయినా పొందాలంటే బిఆర్ ఎస్ పార్టీలోకి చేరాల్సిందే. ఈ పార్టీ విధానం కేశవరం లోనే కాక ఎన్నో గ్రామాలలో మండలాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. నిజంగా పేద వాళ్లకు ఎలాంటి లబ్ధి జరగటం లేదు. బ్రతకడానికి వలస వచ్చిన వారికి ఎలా ఇస్తారు. మాకంటే వలస వచ్చిన వాళ్లకు కూడా లబ్ధి జరుగుతుంది. ప్రజాప్రతినిధులకు ఎవరైతే మద్దతునిస్తున్నారో బి.ఆర్.ఎస్ పార్టీలోకి ఎవరైతే వస్తున్నారో వారికి మాత్రమే ప్రభుత్వం అవకాశం పార్టీలోకి రాని వారికి మాత్రం చుక్కలు చూపిస్తున్న రాజకీయ నాయకులు.

కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 3వేల లబ్ధిదారులకు విడతలివారీగా గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్టుగా పత్రాలు దారి చేయడం జరిగింది. అవి కూడా లబ్ధి పొందాలంటే బిఆర్ఎస్ పార్టీలోకి రావాల్సిందే లేకుంటే ఇచ్చేదే లేదు. అని గ్రామాల్లో ఉండే కార్యకర్తలు నాయకులు గ్రామస్తులను బిఆర్ఎస్ పార్టీ లోకి చేర్పిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు.



# నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం వరం

**మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు లబ్ధిదారులకు గృహలక్షి పథకం పత్రాలు అందజేసిన మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్ ,విశాలభారతి:** పేదలకు మంచి చేయాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం పత్రాలు కౌన్సిలర్ తుడుం గణేష్ తో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్ లబ్ధిదారులతో కలిసి పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇళ్ళు లేని ఖాళీ స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులందరికీ గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సహకరించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలోని మేడ్చల్ నియోజవర్గం అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా మంత్రి మల్లారెడ్డి తీర్చిదిద్దారన్నారు. విశ్రాంతి అనేది లేకుండా నియోజవర్గంలోని గల్లి గల్లికి తిరుగుతూ సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి మల్లారెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పలు కాలనీలో తన సొంత నిధులతో సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, పూర్తికాని దేవాలయాలను నిర్మించి ఇస్తున్నారని, ఇలాంటి నాయకుడు దేశంలో ఎక్కడ లేడని కొనియాడారు. తన వార్డులో ఉన్న లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం అమలు అయ్యేలా చేసిన మంత్రి మల్లారెడ్డి కి రుణపడి ఉంటామన్నారు. గృహలక్ష్మీ పథకం కింద ఖాళీ స్థలం, ప్లాట్ ఉన్న వారికి రూ.3 లక్షల చొప్పున అందచేయడం జరుగుతుందని అన్నారు. విడతల వారీగా అర్హులందరికీ గృహలక్ష్మీ పతకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొత్త వెంకటేష్ యాదవ్**

**చౌటుప్పల్ విశాలభారతి:** తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కార్యదర్శి కొత్త వెంకటేష్ యాదవ్ తెలిపాడు. కాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఒక ప్రకటనలో ఆశ బావం వ్యక్తం చేశారు




# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**చౌటుప్పల్ ,విశాలభారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం మండల విస్తృత సమావేశం మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్ అధ్యక్షున నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలల్లో రాజకీయ జోక్యంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల నిధులు పార్టీ నిధులు కాదని ఆ నిధులు ప్రజల డబ్బులని పేర్కొన్నారు. కాబట్టి దళిత బంధు కళ్యాణ లక్ష్మి పెన్షన్లు బిసి మైనార్టీ లోన్లను నిరంతరం కొనసాగించాలని అర్హులైన పేదలను ఆ గ్రామ సభల ద్వారా గుర్తించి సంక్షేమ పథకాలు అమలులో జవాబుదారితనం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి గడ్డం వెంకటేష్ రాగరి కిష్టయ్య పి మధు వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి అశోక్ బాలరాజు శ్రీశైలం యాదమ్మ నందీశ్వర్ యాదగిరి అంజయ్య శ్రీకాంత్ బాలనరసింహ స్వరూప
పాల్గొన్నారు.



# కార్మికులకు ప్రమాద బీమా అమలు చేయాలి

**శివారపు శ్రీధర్**

**కేసముద్రం, విశాల భారతి :** తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఐ.ఎఫ్.టి.యు కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో హమాలి, కూలి, దడవాయి, బండిహమాలి, యాడ్ క్లీనింగ్ వర్కర్స్ ధర్నా అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన గ్రేడ్ 3 సెక్రటరీ రాజేంద్రప్రసాద్ కు కార్మికుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం జరిగిన సభలో శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ.. కార్మికులకు సమగ్ర చట్టం చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మార్కెట్లో పనిచేస్తున్నటువంటి అసంఘటితరంగా కార్మికులు హమాలీ, కూలి, బండ్ల హమాలి, దడ్వాయి, యాడ్ క్లీనింగ్ వర్కర్స్ కు ఈ సంవత్సరం ఇవ్వవలసినటువంటి బట్టలు వెంటనే అందజేసి వారికి మార్కెట్ నుండి ఎలాంటి షరతులు లేకుండా లైసెన్సులు జారీ చేసి లైసెన్స్ పై 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని మార్కెట్లో పని చేసేటువంటి కార్మికులకు ఈ.ఎస్.ఐ అమలు చేసి కార్మికుల కుటుంబానికి ఆరోగ్య సౌకర్యాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బట్ట మేకల రాజు, బండి రాజు, శ్రీనివాస్ రెడ్డి, యాకయ్య, యాకూబ్ , కాసు సూరయ్య, సంజీవ, కృష్ణ, సీతారాం, శ్రీను, సురేష్, సాంబలక్ష్మి, మంజుల, నీల, హేమ, సుమతి, సోనా,లక్ష్మి, పద్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ గొంతుక సాయిచందు

**అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ మంచాల లింగస్వామి.**

**ఓయూ,విశాలభారతి:** ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు వేద సాయిచందు 40వ, జయంతి వేడుకలు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి, కోఆర్డినేటర్ డాక్టర్ గాజుల ప్రభాకర్, ప్రముఖ డప్పు కళాకారుడు డప్పు బాబు కేక్ కట్ చేసి అనంతరం సాయిచందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి మాట్లాడుతూ "తన ఆటపాటమాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ గొంతుక సాయిచందు. పాలమూరు మట్టి పరిమళం నుండి ప్రపంచ స్థాయికి ఎదిగిన మహనీయుడు సాయిచందు. ఆయన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను గల్లీ నుండి ఢిల్లీ దాకా, అమరచింత నుండి అమెరికా దాకా చాటి చెప్పిన గొప్ప కళాకారుడు. తెలంగాణ ఉద్యమ పాటలతో పాటు గౌతమ బుద్ధుడు, మహాత్మా జ్యోతిభా పూలే, డా. బాబాసాహెబ్ అంబేద్కర్, మార్క్స్ లపై కూడా పాటలు పాడి జీవితాంతం వారి అడుగుజాడల్లో నడిచిన ఆదర్శప్రాయుడు. సమాజంలో పేరుకుపోయిన కులం, మతం, అణిచివేతలు లాంటి సామాజిక రుగ్మతల మీద తన భావాలను పాటలుగా మలిచి కోట్ల మందిని కదిలించిన గొప్ప తత్వవేత్త. అలాంటి గొప్ప వ్యక్తి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సాయిచందు పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ ను డిమాండు చేస్తున్నాం" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంసా రాష్ట్ర నాయకులు రాహుల్ మధ్నూరి, ప్రముఖ డప్పు కళాకారుడు వెంకట్, సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వేదాంత్ మౌర్య, రాము రావణ్ , పాల్గొన్నారు.